విశాలాంధ్ర అనంతపురం

www.visalaandhra.com

కర్నూలు, శుక్రవారం 19, మే 2023

నారాయణ ఒలంపియాడ్ పాఠశాలను సీజ్ చేసిన డిప్యూటీ డిఈవో

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : జిల్లా వ్యాప్తంగా ముందస్తు అడ్మిషన్లతో విద్యార్థుల నుండి అక్రమంగా ఫీజులు వసూలు చేసి తరగతులు నిర్వహిస్తున్న నారాయణ ఒలంపియాడ్ పాఠశాలను గురువారం డిప్యూటీ డిఈవో పద్మశ్రీ సీజ్ చేశారు. నారాయణ పాఠశాలలో ముందస్తు తరగతులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుల్లాయ్‌స్వామి, చిరంజీవి అడ్డుకొని డీఈవో, డిప్యూటీ డిఇఓ దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో తక్షణమే స్పందించిన డిప్యూటీ డిఈఓ పద్మశ్రీ నారాయణ పాఠశాల దగ్గరకు చేరుకొని ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన నారాయణ పాఠశాలను సీజ్ చేశారు. అనంతరం అక్రమ అడ్మిషన్ల పత్రాలు, నారాయణ పాఠశాల గుర్తింపుతో ఉన్న పాఠ్యపుస్తకాలను డిఈఓ కార్యాలయానికి తరలించారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నారాయణ, శ్రీ చైతన్య,భాష్యం పాఠశాలల్లో రాష్ట్ర విద్యాశాఖ అనుమతి తెచ్చుకొని, సీబీఎస్ఈ సిలబస్ పేరుతో ముందస్తుగా అడ్మిషన్లు చేస్తూ లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు అనుమతులు లేకుండా నడుపుతున్నారని అలాంటి పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సంభందిత అధికారులను డిమాండ్ చేశారు.కార్పొరేట్ విద్యా సంస్థలు సీబీఎస్,ఒలంపియాడ్, టెక్నో,ఈ టెక్నో, ఐపిఎల్,ఐకాన్ వంటి పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఒకచోట ప్రభుత్వ అను మతి తీసుకొని రెండు నుండి మూడు బ్రాంచ్‌లు నడుపుతు న్నారన్నారు. అలాంటి వారిని విద్యాశాఖ అధికారులు హెచ్చరిస్తున్నా వాటిని బేఖాతరు చేసిన ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై జిల్లా కలెక్టర్, డిఈఓలు తక్షణమే చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి రమణయ్య, నగర ఆర్గనైజింగ్ కార్యదర్శిఉమామహేష్,సహాయ కార్యదర్శ లుఆనంద్ వంశీ, నాయకులు సమీర్, జగదీష్, రారాజు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు : ఆత్మకూరు మండలం ఆత్మకూరు పంచాయతీ కుర్లపల్లి గ్రామంలో తాగునీటి సమస్య గత 20 రోజులు నుంచి తీవ్రంగా ఉండడంతో గురువారం ఆత్మకూరు పంచాయతీ ముందర రోడ్డుకి కుర్లపల్లి గ్రామ ప్రజలు మహిళలులతో భారీగా ధర్నా నిర్వ హించారు. ఈ ధర్నాలో ముఖ్య అతిథులుగా సీపీఐ మండల కార్యదర్శి సనప నీళ్ల పాల రామకృష్ణ కుర్లపల్లి 13వ వార్డు నెంబర్ రవితేజ తో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజులతో నీళ్ల తెప్పిస్తామని ఈఓఆర్‌డి సత్య బాబు ఆత్మకూరు సర్పంచ్ మూడు రోజులో నీళ్ల పరిష్కారం చేస్తామ హెచ్ బి ని హామీ ఇచ్చారు ఇవ్వలేని పరిస్థితిలో భారీ ఎత్తున ధర్నా చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాప్తాడు నియోజకవర్గం ఉపాధ్యక్షుడు బి. రామాంజనేయులు, తాతయ్య, కుర్లపల్లి గ్రామస్తులు రామాంజినమ్మ , ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

రవాణారంగం పై సీఎం జగన్ ఉక్కుపాదం

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : లారీలపై త్రైమాసిక పన్నును పెంచి రవాణారంగం పై ఏపి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మండిపడ్డారు. ఈ మేరకు గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. లారీల పై ఏపి ప్రభుత్వం పెంచిన త్రైమాసిక పన్నును ఉపసం హరించాలని డిమాండ్ చేశారు. ఈ విష యంపై లారీల యజమానులు సమ్మెకు దిగేందుకు సిద్ధమౌతున్నారని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికీ తెలియజే శారని స్పష్టం చేశారు. తమిళ నాడులో 2 వందలు, కర్ణాటక లో 5వందల రూపాయలు గ్రీన్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని అయితే ఏపిలో సీఎం జగన్ 20వేల రూపాయలు వసూలు చేస్తూ రవాణా వ్యవస్థను నాశనం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది చాలదన్నట్లుగా దేశంలో ఏ రాష్ట్రం లోనూ లేనివిధంగా డీజిల్ పై 5రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం రవాణా రంగాన్ని బడాబడా కంపెనీల గుత్తాధిపత్యంలో ఉంచేందుకు కుట్ర చేస్తోందని విరుచుకు పడ్డారు. త్రైమాసిక పన్నును పెంచుతూ జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏపిలో వాహనాలు రిజిస్ట్రేషన్ చేయించడమే దౌర్భాగ్యమంటూ లారీ యజమానులు భావిస్తున్నారని విచా రం వ్యక్తంచేశారు. నిత్యావసర వస్తువుల్లో భాగంగా ఏపిలో ఆయిల్ ధరలు పెరగడం తో లారీ యజమానులు పక్క రాష్ట్రాల్లో కొనుగోలు చేస్తున్నారని వెంటనే ఆయిల్ తోపాటు డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఓ వైపు కేంద్రం వాహనాలకు రోడ్డు ఖర్చులు తగ్గించాలని చెబుతుంటే రాష్ట్రం టోల్ ఛార్జీలు వేస్తూ నడ్డి విరుస్తోందని ఏకరువు పెట్టారు. రవాణా రంగం పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్న ఏపి ప్రభుత్వ వైఖరికి నిరసనగా లారీ యజమానులు చేపట్టబోయే కార్యక్రమాలకు సీపీఐ సంపూర్ణ మద్దతునిస్తుందని తెలిపారు.

ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా మహేష్

విశాలాంధ్ర - ఉరవకొండ : ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంఘం ఉరవకొండ తాలూకా అధ్యక్షులుగా వసికేరి మహేష్ ఎన్నికయ్యారు. తాలూకా అధ్యక్షులు గా ఉన్న డాక్టర్ ఎర్రిస్వామిరెడ్డి ఉన్నత కోర్సు కు వెళ్లడంతో ఖాళీగా ఉన్న అధ్యక్ష పదవిని జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ జిల్లా కార్యదర్శి రాము నాయక్ మహేష్‌ను ఎంపిక చేసినట్లు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మహేష్ మాట్లాడుతూ తనను తాలూకా ఉద్యోగుల సంఘం అధ్యక్షుల పదవికి ఎంపిక చేసిన జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యోగుల యొక్క సమస్యలపై తాను రాజీలేని పోరాటాన్ని నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన మహేష్ ను పలువురు ఉద్యోగులు అభినందించారు.

ఏపీఈ ఏపీసెట్ పరీక్షకు 94.05శాతం హాజరు

విశాలాంధ్ర - జెఎన్‌టియుఏ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించు చున్న ఏపీ ఈ ఏపీ సెట్-2023 పరీక్ష నాలుగవ రోజున పరీక్ష సజావుగా నిర్వహించినట్లు చైర్మెన్ ఆచార్య జి.రంగ జనార్ధన, కన్వీనర్ ఆచార్య సి. శోభా బిందు తెలిపారు. గురువారం ఉదయం మధ్యాహ్నం జరిగిన పరీక్షలలో ఆం ధ్రప్రదేశ్‌లో మొత్తము 48,896మంది విద్యార్థులు రిజిష్టర్ చేసుకోగా 46, 494 మంది విద్యార్థులు హాజరయ్యారని, దాదాపు 95.09%శాతం హాజర య్యారని తెలిపారు. అలాగే తెలంగాణలో 4,348 మంది విద్యార్థులు రిజిష్టర్ చేసుకోగా 3,582 మంది విద్యార్థులు హాజరయ్యారని, దాదాపు 82.38% శాతం మొత్తం రెండు రాష్ట్రాలలో కలిపి 53,244 మంది రిజిష్టర్ చేసుకోగా 50,076 మంది విద్యార్థులు హాజరయ్యారని, దాదాపు 94.05% శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని చైర్మెన్ వెల్లడించారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - బొమ్మనహాళ్ : రాష్ట్ర ప్రజలు కష్టాలు తీరుస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు సోమనాథ్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని గోవిందవాడ గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకుడు సోమనాథ్ గౌడ్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితిని వివరించారు. టిడిపి హాయంలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని వివరించారు. జగన్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవేంద్రప్ప, టిడిపి నాయకులు ఎస్ జి వన్నూరు స్వామి, బంగి లోకేష్, పెద్ద సుంకన్న, మహాదే వా, చెవులు, వన్నూరు స్వామి, మాజీ ఎంపీటీసీ వేమన్న, మునిస్వామి, గంగరాజు, ఎస్ వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం టౌన్ : అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. బంధువులు పోలీసులు తెలిపిన వివరాలిలా మండల పరిధిలోని చాపిరి గ్రామంలో సొంత వ్యవసాయ తోటలో అనుమానాస్పదంగా మల్లికార్జున(40) మృతి చెందాడని, చుట్టుపక్కల వారు గమనించి కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి బిపి, షుగర్ ఫిట్స్, ఉన్నట్లు బంధువుల మేర సమాచారం. మృతునికి భార్య అంజనమ్మ, కూతుర్లు, ఒక కుమారుడు కలరు. ఇంటికి పెద్దదిక్కు పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మునిరయ్యారు.గ్రామంలోమల్లికార్జున మృతి విషాద ఛాయలు నెలకొన్నాయి.

టీడీపీ నాయకుని మొక్కజొన్న పంటకు నిప్పు

విశాలాంధ్ర-యాడికి : తెలుగుదేశం పార్టీ ఎమ్మార్పీఎస్ స్టేట్ యువజన అధ్యక్షుడు లక్ష్మణ్ కు చెందిన మొక్కజొన్న తోటకు గుర్తు తెలియని వ్యక్తులు గురువారం నిప్పంటించారు .సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ ఇంజన్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. కాగా సంఘటన స్థలానికి చేరుకున్న తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ,మండల టిడిపి నాయకులు క్లాస్ 1 కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, తెలుగు యువత ఉపాధ్యక్షుడు పరిమి చరణ్ , ఏఎస్ఐ వెంకటేశులు నిప్పు పెట్టిన పంటను పరిశీలించారు . జేసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి నాయకులు అధైర్య పడవద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సంఘటన పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

ఉపాధి హామీ పథకంలో 200రోజులు పని దినాలు కల్పించాలి

విశాలాంధ్ర - యాడికి : మండల పరిధిలోని చందన గ్రామం సుద్ద గుట్టపై జరుగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరాముడు యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఉపాధి పనులకు బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. ఉపాధి హామీ పనులు 200 రోజులు పని దినాలు కల్పించాలని , రోజువారి వేతనం 600రూపాయలు ఇవ్వాలని, పనిచేసే ప్రదేశంలో మెడికల్ కిట్టు, టెంటు సౌకర్యం కల్పించాలని, మజ్జిగ పంపిణీకి బడ్జెట్లో 20కోట్ల రూపాయలు కేటాయించారని వేసవిని దృష్టిలో ఉంచుకుని కూలీలకు మజ్జిగను అందించాలని, చేసిన పనికి 15 రోజుల్లోనే వేతనం చెల్లించాలని కోనేరు రంగారావు భూ కమిటీ చేసిన సిఫారసులను అమలు చేయాలన్నారు. ఉపాధి కూలీలకు పనిముట్లు ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఈనెల 30వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఉపాధి కూలీలు,కార్మికులు, వ్యవసాయ కార్మికులు తరలిరావాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరాముడు యాదవ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రంగస్వామి ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ముందు చూపు లేకనే తరుచూ విద్యుత్ కోతలు

విశాలాంధ్ర - విడపనకల్లు : మండల వ్యాప్తంగా వేసవికాలం, వేడి గాలులు వాతావరణ శాఖ ముందే హెచ్చరికలు పంపినా ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడంతో గ్రామాల్లో తరచూ విద్యుత్ అంతరాయంకలుగుతుంది. విద్యు త్ కోతలుతో ప్రజలు అల్లాడుతున్నారు. పాల్తూరు,విడపనకల్ విద్యుత్ సరఫరాలో గురువారం రోజుకీ కరెంట్ ఇబ్బందులు పెరిగిపోతున్నాయి. గత మూడు రోజులుగా వేసవి తాపానికి రోడ్లపై తిరగలేని పరిస్థితి. ఇళ్ల వద్ద కూడా కనీసం ఫ్యాన్ లేకుండా ఉండలేని పరిస్థితి. గంటల గంటలు కరెంటు తీసేస్తున్నారు. వృద్ధులు, చిన్న పిల్లలు వేడికి అల్లాడుతున్నారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో గృహాలు, వ్యాపారాలులకు తీవ్రప్రభావం చూపింది. ఎండల కారణంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదు కాగా భారీగా వినియోగం పెరిగిపోయింది. విద్యుత్ అందించలేని పరిస్థితి గ్రామీణ ఫీడర్లపై విద్యుత్ సరఫరా ఆగిపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. ముందుకు చూపులేకే జెన్కోలో బొగ్గు కొరత ఏర్పడిందని అంటున్నారు. కోట్లు వెచ్చించి అయినా విద్యుత్ కొనుగోలు చేస్తామని చెబుతున్నారే తప్ప, వేసవి తాపంపై ముందే హెచ్చరికలు ఉన్న అవసరానికి సరిపడాబొగ్గు నిల్వలు, విద్యుత్ కొనుగోలు చేయకపోవడం ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడమే అని ప్రభుత్వం ప్రజల సాధకబాదలను ఎప్పుడో గాలికి వదిలేసింది. అధికారులైన దృష్టిసారించి విద్యుత్ సరఫరాలో కోతలు తగ్గించాలని కోరుతున్నాం.

ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష ఫలితాల విడుదల

విశాలాంధ్ర - జెఎన్టియుఏ : జేఎన్‌టియుఏ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అటానమస్ బీటెక్ నాలుగవ సంవత్సరం సెకండ్ సెమిస్టర్ ఆర్19 రెగ్యులర్ పరీక్ష ఫలితాలు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి సుజాత గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. బీటెక్ నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్19) రెగ్యులర్ పరీక్షలకు 440మంది హాజరవ్వగా, 424మంది విద్యార్థులు ఉత్తీర్ణుల య్యారని తెలిపారు. 96.36 శాతం పాసయ్యారని తెలిపారు. పరీక్ష ఫలితాలకు సంబంధిత రీకౌంటింగ్ నోటిఫికేషన్ జారీ చేస్తున్నామని చెప్పారు. శుక్రవారం నుంచి వీటికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్ భవాని, అన్ని విభాగాల అధిపతులు, పరీక్ష విభాగాల అధికారులు పాల్గొన్నారు.

హెచ్‌ఐవి వ్యాధి నియంత్రణపై ప్రజలలో అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : ప్రపంచ హెచ్‌ఐవి వ్యాధి నియంత్రణ టీకా దినోత్సవ సందర్భంగా నెహ్రూ యువ కేంద్రా అనుబంధ సంస్థలైన ప్రగతి పదం యూత్ అసోసియేషన్ ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రెడ్ క్రాస్ చైర్మన్ కాపు భారతి పాల్గొని గోడపత్రికలను ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "హెచ్‌ఐవి వ్యాధి రాకుండా అనేక నియంత్రణ చర్యలపై అవగాహన సదస్సులు, అవగాహన కార్యక్రమాలు ప్రజల్లోకి స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు తీసుకెళ్లడం హర్షనీయమని కొనియాడారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోవడంలో ప్రజలంతా భాగ్య స్వామ్యం కావాలని, ముఖ్యంగా మహిళలు కాన్పుల సమయంలో ప్రతి ఒక్క హెచ్‌ఐవి టెస్టు చేయించుకోవాలని అలాగే పెళ్లికి ముందు కూడా యువతి యువకులు హెచ్‌ఐవి నిర్ధారణ టెస్టు చేయించుకోవాలని ఇలా చేయడం వల్ల వ్యాధి నియంత్రణలో ప్రజల భాగ్యస్వామ్యం అవసరమని తెలిపారు. తదనంతరం సొసైటీ సభ్యులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జాతీయ రహదారి లో తిరిగే లారీ డ్రైవర్లకు నగరంలో తిరుగుతున్న ఆటో డ్రైవర్లకు వారికి హెచ్‌ఐవి వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాతి భరత్, ప్రగతి పదం సంస్థ అధ్యక్షుడు జయ మారుతి,ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షురాలు దివ్య రాష్ట్రపతి అవార్డు గ్రహీత జీవన్ కుమార్,ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విష్ణు ప్రియ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నందిత, జోష్ణ,ఆజాం,ప్రదీప్, మహేష్,తుకారం,జి.గౌతందీపక్‌రెడ్డి. పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-తాడిపత్రి : మున్సిపల్ కార్మికుల సమస్య లను పరిష్కరించాలని సిఐటియు పట్టణ అధ్యక్షుడు డి.రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం నుండి కొత్త మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఆయన మాట్లాడుతూ పట్టణానికి సంబంధించి గతంలో ఉన్న కార్మికులే పట్టణమంతా పనిచేయుచున్నారు. వారికి పని భారం ఎక్కువైందన్నారు. ప్రస్తుతం 36 వార్డులుగా విభజించారు. వాటిని పరిగణలోకి తీసుకొని జనాభా ప్రాతిపదికన కార్మికులను పెంచాల న్నారు. గత రెండు సంవత్సరాలుగా కార్మికులకు ఇవ్వవలసిన కొబ్బరి నూనె, సబ్బులు, పని ముట్లు, రక్షక కవచాలైన చేతులకు బ్లౌజులు తదితర వాటిని సకాలంలో అందించాలన్నారు. ఈఎస్ఐ, ఈపీఎఫ్, హెల్త్ కార్డులు మున్సిపల్ కార్మికులకు వర్తింపజేయాలన్నారు. ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడు తున్న, మరణించిన కార్మికులకు ఉపాధి కల్పించే విధంగా వారి కుటుంబంలోని ఒకరికి ఉపాధి కల్పించాలన్నారు. వన్నూరప్ప, నరసింహమూర్తి, బాల పెద్దయ్య ఈశ్వరయ్య కార్మికులు పాల్గొన్నారు.

రైతులకు మోటారు పంపుసెట్లు పంపిణీ

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ మండలం షేక్షాన్ పల్లిలో వైఎస్సార్ జలకళ పథకం కింద బోరు వేసిన లత్తవరం, అమిద్యాల గ్రామాలకు చెందిన 9 మంది రైతులకు గురువారం ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి ఉచిత మోటారు పంపుసెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు పాదయాత్రలో ప్రతిపక్ష నేతగా జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి అయ్యాక ఒక్కొక్కటిగా ఇప్పటి వరకు 98శాతం హామీలు అమలు చేసారని చెప్పారు.అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా అర్హత గలిగినటువంటి చిన్న సన్నకారు రైతులకు 'వైస్సార్ జలకళ'లో భాగంగా బోరు మొదలుకుని పంపుసెట్లు, మోటార్లు, ఇతర సామగ్రి కింద దాదాపు రూ.5లక్షల వరకు ఉచితంగా ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న ఈ చేయూతను రైతులు సద్వినియోగం చేసుకుని వ్యవసాయంలో లాభపడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్సార్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

పుట్టుకతో వినికిడి లోపం ఉన్నవారికి ఉచిత పరీక్షలు

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం నందు రాష్ట్రీయ బాల స్వాస్థ్య ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా డాక్టర్ కె. వీరాబ్బాయ్ డి ఎంఅండ్ ఎహెచ్ ఓ, డాక్టర్ ఎ. శ్రీదేవి మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, డాక్టర్ జి.నారాయణస్వామి పిఓ-ఆర్ బిఎస్‌కెఎన్‌సిడి ఆధ్వర్యంలో సక్షం సిఆర్‌సి నెల్లూరు ట్రస్ట్ వారి సహకారంతో పుట్టుకతో వినికిడి లోపంతో బాధపడుతున్న పిల్లలకు వినికిడి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 128 మంది పిల్లలను అవగాహన ఇవ్వగా ,అందులో 82 మంది పిల్లలు హాజరు అయ్యారు వీరిని మరల రెండు వారాల తర్వాత ఫాలో అప్ చేసి ఉచితంగా వినికిడి యంత్రాలు అందజేస్తామన్నారు . ఈ కార్యక్రమానికి విచ్చేసిన పిల్లలు వారి తల్లిదండ్రులకు , సహాయకులకు స్పందన రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారు భోజన సదుపాయాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ .బి. భాను కిరణ్ సక్షం స్టేట్ జాయింట్ సెక్రటరీ, మిస్టర్ శంకర్ వర్లే సి ఆర్ సి నెల్లూరు, డాక్టర్ శ్రీధర్ రావ్ ఇ ఎన్ టి హెచ్ ఓ డి, డాక్టర్ .ఓ. మనోరంజన్ రెడ్డి సక్షం వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ రవి కుమార్ పీడియాట్రిక్ హెచ్ ఓ డి చిన్న పిల్లల వైద్య నిపుణురాలు డా. శ్రీవిద్య, మేనేజర్ రజిత, ఆడియోలాజిస్ట్ మరియు డిఈఐసి స్టాఫ్ అందరు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో రసాభాస

విశాలాంధ్ర - బుక్కరాయసముద్రం : బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశం గురువారం రసాభాసగా సాగింది. ఎంపీపీ సునీత చాంబర్ వైపు జడ్పిటిసి భాస్కర్, చదల సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, దయ్యాలకుంటపల్లి ఎంపిటిసి వెంకట శివారెడ్డిలు ఉపాధి హామీ పనుల్లో జరిగిన అవినీతిపై లెక్క తేల్చాలని వాగ్వివాదం చోటుచేసుకుంది. తమ సంతకాలు లేకుండా ఎంపీపీ, ఎంపీడీవో తేజోష్ణ తీర్మానాలు చేసి తనను అగౌరవ పరిచినప్పుడు ఏం చేస్తున్నారని నిలదీశారు. ఉపాధి హామీపై నిజాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు.

అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : బుక్కరాయసముద్రం మండలం పసులూరు గ్రామం తలారి శివయ్య(32) గురువారం ఉదయం తన పొలానికి తెచ్చుకున్న పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న సీపీఐ నాయకులు గురువారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి విచ్చేసి నివాళులర్పించారు. ఈయనకు భార్య ముగ్గురు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి దాదాపుగా 12 ఎకరాల భూమి సాగు చేసుకుంటూ పెట్టిన పెట్టుబడులు తిరిగి రాక గత సంవత్సరం ఐదు ఎకరాల్లో దానిమ్మ సాగు చేసి పంట చేతికొచ్చిన వేళ మంటలలో పూర్తిగా బూడిద, అవ్వడం జరిగింది. ఆత్మహత్య చేసుకున్న యువ రైతుని జిల్లా రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సి.మల్లికార్జున, సింగనమల కార్యదర్శి టి.నారాయణ స్వామి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ నాగరాజు వారి కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు పేరు చెప్పి అధికారం లోకి వచ్చిన ప్రభుత్వం రైతులకు రైతులు ఆత్మకు తెలిసి చేసుకుంటూ ఉంటే అధికారులు గాని ప్రజా ప్రతినిధులు గాని వారిని పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు. ప్రస్తుతం రైతు భరోసా కేంద్రాల్లో వేరుశనగ సబ్సిడీ విత్తనాలకు కనీసం డబ్బులు కట్టి రిజిస్ట్రేషన్ చేయించుకోలేని స్థితిలో ఈరోజు శివయ్య అనే రైతు ఆత్మహత్య చేసుకోలేదు ఇది ప్రభుత్వ హత్య హత్యగా భావించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతుకు దక్కాల్సిన గిట్టుబాటు ధరలు సబ్సిడీలో ఎరువులు విత్తనాలు, మందులు పనిముట్లు డ్రిప్ పరికరాలు గాని అందించడంలో ప్రభుత్వం విఫలం అయినందువల్లే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. తక్షణం ఆత్మహత్య చేసుకున్న శివయ్యకు 10లక్షలు ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేశారు.

వడదెబ్బపై అవగాహన

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామంలో గురువారం వేసవికాలంలో తగిలే వడదెబ్బ గురించి హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ ఎండి షఫీ,సి హెచ్ ఓ నాగ రంగయ్య అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు బాగా పెరుతుండడం వలన ఆరుబయట ఎండలో పనులకు పోవడం వలన వడదెబ్బ తగిలే అవకాశం ఉందన్నారు. ప్రజలు ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండల్లో తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఎండలో బయటకు వెళ్ళవలసి ఉంటే కాలికి చెప్పులు ధరించి ,తలకు టోపి గాని రుమాలు ధరించాలని లేదా గొడుగు వేసుకొని వెళ్లాలని సూచించారు.పలుచటి నూలు దుస్తులు ధరించాలని,నల్లటి దుస్తులు ధరించారాదని తెలిపారు. ఎవరైనా ఎక్కువ సమయం నేరుగా ఎండలో పనిచేస్తే వడదెబ్బ సోకే ప్రమాదం ఉందని తలనొప్పి, తలతిరగడం,అధిక జ్వరం,నీరసం,నాలుక ఎండిపోవడం మగతగా ఉండడం స్పృహ కోల్పోవడం వడ దెబ్బ లక్షణాలని తెలిపారు. ఎవరిలోనైనా వడ దెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే అతనికి నీడపాటున చేర్చి దుస్తులు వదులుగా చేసి విసన కర్రతో విస్తూ వీలైనంత త్వరగా ఆసుపత్రికి తీసుకెళ్లాలని,ఉష్ణోగ్రత తగ్గేవరకు తడిగుడ్డతో వొళ్ళంతా తుడవాలని తెలిపారు.ఓఆర్ ఏస్ ద్రావణం, కొబ్బరి నీరు మజ్జిగ నీరు ఎక్కువగా తీసుకోవాలని, కూల్ డ్రింక్స్ మసాలా పదార్థాల జోలికి వెళ్లరాదని కోరారు.ఎండకు పోకుండా, వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియచేశారు. హెల్త్ సూపర్వైజర్ శ్రీ దర్ మూర్తి, స్వర్ణలత,సచివాలయ ఎయన్ఎమ్ పద్మావతి,సీఓ భగవన్, పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం అందుబాటులో ఉంటా

విశాలాంధ్ర - రాప్తాడు : రెవెన్యూ సమస్యలపై నిరంతరం అందు బాటులో ఉంటామని తహశీల్దార్ లక్ష్మీ నరసింహ తెలిపారు. గురువారం ఆయన రాప్తాడు విలేకరులతో మాట్లాడారు. రెవెన్యూ పరంగా భూములకు సంబంధించి ఏమైనా సమస్యలు ఎదురైతే నేరుగా తహసిల్దార్ నే సంప్రదించాలని, పనులు చక్కపెడతామని ఎవరైనా మధ్యవర్తులుగా వ్యవహరిస్తూ రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాలలో రెవెన్యూ సమస్యలు ఉంటే అర్జీదారుడు నేరుగా తాహశీల్దారును కలిసి తమ సమస్యను వివరించాలని కోరారు. మధ్యవర్తులను ఎవరూ నమ్మవద్దన్నారు. మధ్యవర్తులు ఎవరైనా తహశీల్దారు కార్యాలయంలో మాకు తెలుసు అని రైతుల నుండి డబ్బులు తీసుకుంటున్నట్లు తెలిస్తే వారిపై క్రిమినల చర్యలు తప్పవని హెచ్చరించారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 19, మే 2023

పరిహారం అందేలా చూడాలని తహసిల్దార్ కు వినతి

విశాలాంధ్ర - బత్తలపల్లి : అనంతపురం - కదిరి జాతీయ రహదారి నిర్మాణానికి భూములు కోల్పోయిన పలువురు రైతులకు సంవత్సరాలు గడుస్తున్న పరిహారం అందడం లేదంటూ పలువురు బాధిత రైతులు తహసిల్దార్ యుగేశ్వరీదేవికి వినతిపత్రం అందజేశారు. గురువారం పలువురు బాధిత రైతులు రాప్తాడు- బత్తలపల్లి నాలుగు వరసల రహదారి నిర్మాణానికి భూములు కోల్పోయిన బాధిత రైతులు తహసిల్దార్ యుగేశ్వరిదేవిని కలసి భూ పరిహారం అందడం లేదని వినతిపత్రం అందజేశారు. పరిహారం వెంటనే విడుదల చేయకపోతే తమ భూములలో వాహనాలు తిరగకుండా అడ్డుకుంటామని వారు హెచ్చరించారు.

వైయస్సార్ యంత్ర సేవ ట్రాక్టర్ ప్రారంభం

విశాలాంధ్ర - కదిరి : వైయస్సార్ యంత్ర సేవ ట్రాక్టర్ ను ఎమ్మెల్యే డా. పీవీ సిద్దారెడ్డి ప్రారంభించారు. గురువారం కదిరి రూరల్ మండలం, కదిరి బ్రాహ్మణపల్లి రైతు భరోసా కేంద్రం పరిధిలో కదిరి బ్రాహ్మణపల్లి కష్టం హైరింగ్ సెంటర్ నకు వైయస్సార్ యంత్ర సేవా పథకం క్రింద మంజూరైన ట్రాక్టర్ మరియు వాటి పనిముట్లను అందచేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలో ఒక కష్టం హైరింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసి ఈ సెంటర్ ద్వారా ట్రాక్టర్,వ్యవసాయ పనిముట్లు అందుబాటులోకి తీసుకువచ్చి, వ్యవసాయ పనిముట్ల ద్వారా రైతులు దుక్కి నుండి నూర్పుడి వరకు అవసరమైన వాటిని ఉపయోగించుకోనే వెసులుబాటు కల్పించారని తెలిపారు. ఆరుగాలాలు కష్టించే అన్నదాతలకు అవసరమగు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయడంతో పాటు, ఎరువులను రైతు భరోసా కేంద్రంలో సబ్సిడీ ధరలతో అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని రైతులందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వంకలలో ఇచ్చిన పట్టాలను రద్దు చేయండి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ నందు 17వ వార్డులో నారాయణమ్మ కాలనీకి పడమర వైపున్న వంక లో ఇటీవల ఇద్దరికీ ఇంటి పట్టాలు ఇవ్వడంతో వారు వంకను పూడ్చివేసి ఇల్లు నిర్మిస్తున్నారని, ఇల్లు నిర్మిస్తే వర్షపు నీరు మురుగునీరు వచ్చి కాలనీలో చాలా ఇబ్బంది కలుగుతుందని కాలనీవాసులు గురువారం తాహసిల్దార్ సువర్ణకు వినతి పత్రాన్ని అందజేశారు. కొంతమంది నాయకులు వంకలపై కన్నేసి ప్రభుత్వ భూమిని పట్టాలుగా మార్చుకుంటూ ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా నిర్మాణాలు చేపడుతున్నారని, నగర పంచాయతీ అధికారులు రెవెన్యూ అధికారులు స్థల పరిశీలన చేసి ఇంటి పట్టాలను వెంటనే రద్దు చేయాలని కోరారు. స్థానిక శాసనసభ్యులు మాల గుండ్ల శంకర్ నారాయణ కలసి సమస్యను తెలియజేశారు. వంకలలో డి పట్టాలు ఇచ్చారని, వారు ఇల్లు నిర్మిస్తే కాలనీవాసులకు ఇబ్బంది కలుగుతుందని, తమ యొక్క సమస్యను తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వాటి పరిష్కారానికి అధికారులను పంపుతాము సమస్య లేకుండా పరిష్కారం చేసుకోవాలని సూచించారు.

విద్యార్థి ఆత్మహత్య

విశాలాంధ్ర - పెనుకొండ : మండలంలోని పరిధిలోని మావటూరు గ్రామ నివాసి అయిన అనిల్ కుమార్(15) పదవ తరగతిలో మార్కులు తక్కువ వచ్చినాయి అని బాధతో తన ఇంటిలో ఎవరూ లేని సమయంలో గురువారం తన ఇంటి పైకప్పుకు చీర కట్టుకొని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అతని తల్లి భాగ్యమ్మ, మృతునికి తండ్రి గోవిందప్ప చాలా రోజుల క్రితమే చనిపోయాడని, తన తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని, మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి శవ పరీక్ష అనంతరం మృతదేహాన్ని తన తల్లికి అప్పగించామని హెడ్ కానిస్టేబుల్ దాదా పీరా తెలిపారు.

రాష్ట్రం అన్ని రంగాలలో అధోగతి

విశాలాంధ్ర-కదిరి: ప్రజా సమస్యలు మరచి తుగ్లక్ పాలన సాగిస్తున్న జగన్ కు ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని కదిరి అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం కదిరి మండల పరిధిలోని మూల పల్లి తండా కు చెందిన బీజేపి పార్టీ నాయకులు టిడిపిలో చేరారు.అనంతరం కందికుంట వెంకట ప్రసాద్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రధానంగా రోడ్లు సక్రమంగా లేవని పలువురు ఆరోపిస్తున్నారని తెలిపారు.ముఖ్యమంత్రి జగన్ చేతకానితనం వల్ల రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అధోగతి పాలైందని, పేదల పరిస్థితి మరీ దయనీయంగా మారిందని కందికుంట ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా చైతన్యం ద్వారానే జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పాలన్న నిర్ణయంతో తాము నిర్వహించిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి పూర్తి స్థాయిలో విజయవంతమైందని అయన పేర్కొన్నారు.గణేష్ నాయక్, బాలనాయక్, అంజి నాయక్, బాలు నాయక్, రవి నాయక్ ఉత్తన్న నాయక్, రవీంద్ర నాయక్ లు పార్టీలో చేరారు.

ఫార్మసిస్ట్ మృతి

విశాలాంధ్ర - రొద్దం : సత్యసాయి జిల్లా రొద్దం గ్రామానికి చెందిన ఫార్మసిస్ట్ ఫక్రుద్దీన్ గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. వివరాలు మేరకు ఇదివరలో గుటూరు ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో ఫార్మసిస్ట్ గా విధులు నిర్వహించుకుని, స్వగ్రామానికి మోటార్ సైకిల్ వచ్చే సమయంలో పాతర్లపల్లి పెద్ద కోడి పల్లి మధ్య జింకను ఢీ కొట్టి త్రివర రక్త గాయాలతో అపస్మారమిక స్థితిలో పడిపోయాడు. జింక అక్కడికక్కడే మృతి చెందడం విదితమే. బెంగళూరు వైద్యశాలలో చికిత్సలు పొంది 15 రోజులు కిందట గ్రామానికి వచ్చి విశ్రాంతి తీసుకుంటుండగా తల హృదయ శరీర భాగాల్లో పెద్ద పెద్ద శస్త్ర చికిత్సలు జరిగాయి. ఆరోగ్యం కుదుటపడుతున్న సందర్భంలో ఆయన మృతి బంధువులకు కుటుంబ సభ్యులకు మిత్రులకు తోటి సిబ్బంది వ్యాధిగ్రస్తులు కన్నీంటి పరమయ్యారని ఆయన భౌతిక దేహాన్ని పెద్ద పూలమాల సమర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతితెలియజేసి ఘన నివాళులు అర్పించారు.

సేవ చేయడంలో ఎంతో తృప్తి

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : మానవ సేవ చేయడంలో ఎంతో తృప్తి ఉందని సత్యసాయి సేవా సభ్యులు సాంబశివుడు, ఆచారి, జనార్ధన్, సాగర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం సత్య సాయి భజన మండలి పాండురంగ స్వామి దేవాలయం-పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం రోగులకు, సహాయకులకు మొత్తం 180మందికి బ్రెడ్లు, బిస్కెట్లు, పాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దాతల సహాయ సహకారాలతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం మాకు ఎంతో ఆనందంగా ఉందని, నేటి ఈ కార్యక్రమానికి పూజారి కృష్ణమూర్తి, కామాక్షి దంపతుల యొక్క సహకారంతో నిర్వహించడం జరిగిందన్నారు. కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు ఉదయం తో పాటు మధ్యాహ్నము కూడా భోజన పంపిణీ కార్యక్రమాన్ని కూడా చేపడుతున్నామని తెలిపారు. దాతలు ఎవరైనా సరే ఇటువంటి కార్యక్రమాలకు ఆసక్తి ఉంటే, భజన మండలి కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెంట్ పద్మలత తో పాటు వైద్యులు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమ నిర్వహణ దైవ సేవతో సమానమని, తెలుపుతూ వారికి ఆసుపత్రి తరఫున ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.

వడదెబ్బ తగలకుండ జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణ ప్రజలు వడదెబ్బ శోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, వైద్యుల సలహాలతో వైద్య చికిత్సలను పొందాలని పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు ఇందు రేఖ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం వేసవి కాలమును దృష్టిలో ఉంచుకొని ప్రజలకు పలు విషయాలను వారు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఎండ వేడిమి యొక్క ఉష్ణోగ్రత అధికంగా ఉన్నందున సాధ్యమైనంతవరకు ఇల్లు విడిచి బయటకు రారాదని తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు అసలే బయటికి రారాదని తెలిపారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను సేవించాలని, త్రాగునీరును అధికంగా సేవించాలని, వడ దెబ్బ పై ప్రజలు తప్పనిసరిగా అవగాహన కల్పించుకుంటే ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. కావున పట్టణ ప్రజలు వడదెబ్బ శోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు మరోసారి సూచించారు.

ఎమ్మెల్యేను కలసిన డీఎల్‌పిఓ

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ డివిజన్ కు సంబంధించిన పంచాయతీ ఆఫీసర్ శివ నారాయణ రెడ్డి బాధ్యతలు చేపట్టిన అనంతరం గురువారం స్థానిక శాసనసభ్యులు మాలగుండ్ల శంకర్ నారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన సింగనమల మండలం నుంచి పెనుకొండ డిఎల్పిఓగా పదోన్నతి బదిలీపై విచ్చేశారు. ఆయనతో పాటుగా ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి, సాని పల్లి సర్పంచ్ పరమేశ్వరప్ప, చిన్న మంతురు సర్పంచ్ రామచంద్రారెడ్డి, ఇతర సర్పంచులు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలను అందజేస్తాం

విశాలాంధ్ర - ఎస్.పి.కుంట : ఖరీఫ్ సీజన్ లో రైతులకు సబ్సిడీపై అందిస్తున్న విత్తన వేరుశెన కాయల నాణ్యతగా ఉండే విత్తనాలు అందిస్తామని ఎంపీపీ రాము పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో సబ్సిడీపై అందిస్తున్న విత్తన వేరుశనగ కాయలను ఎంపీపీ రాము, ఎంపీడీవో ఆదినారాయణ, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి లు పరిశీలించారు. ఖరీఫ్ సీజన్ లో వేరుశనగ సాగు చేసే రైతులకు ప్రభుత్వం రాయితీ కింద అందించే విత్తన వేరుశనగ కాయలను మండల ఎంపీపీ ఈటెరాము నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి రైతుకు నాణ్యమైన విత్తన కాయలను అందించాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించడమైనది. ఆర్బికేలకు నాసిరకం విత్తన కాయలు వస్తే ఆ లోడ్ ను తిరిగి వెనక్కు పంపించేయాలని సూచించారు. అనంతరం విత్తనకాయల నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, సర్పంచ్ ఆంజినమ్మ, ఎంపిటిసి మక్బుల్ బీ, రైతులు మల్లిరెడ్డి, శ్రీరాములు, ఏఈఓ శిరీష, వి ఏ ఏ లు యుగంధర్, నరసింహారెడ్డి, ఇంతియాజ్, ఆంజినాయక్ పాల్గొన్నారు.

చెప్పులు విసిరిన కేసులో వైసీపీ నాయకుడు విడుదల

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గం నందు సోమందేపల్లి మండలం రేణుక నగర్ కు సంబంధించిన కొంతమంది వ్యక్తులు ఈనెల 1వ తేదీన ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ కారుపై చెప్పులు విసిరారని, కొంతమంది కావాలని కారును అడ్డగించి ఇబ్బంది కలిగించారని ఉద్దేశంతో సోమందేపల్లి పోలీసులు నాలుగు రోజుల క్రితం అస్సమ్మతి నాయకుడైన నాగభూషణ్ రెడ్డి కేసులు బనాయించి సబ్ జైలుకు పంపించగా గురువారం ఆయన బేలు పై విడుదలయ్యారు. మాట్లాడుతూ అన్యాయంగా నన్ను అక్రమ కేసులలో ఇరికించి వైసిపి కార్యకర్తలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పెనుకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడిన ఏమి అడిగినా అభివృద్ధి గురించి ప్రశ్నించిన అన్యాయమైన కేసులు బనాయిస్తున్నాడని, అలాగే నా మీద బనయించిన కేసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని, మేము మా నాయకుడిని చెప్పులతో వేశామని ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, మేము మా నాయకుడిని అవమానపరిచే అంత ఈనులము కాదని, కానీ మా మీద కావాలని కేసులు బనాయించినప్పుడు ఏ చెప్పుతో విసిరారు. అవి ఎందుకు విసిరారు. విశ్వక్షపాతంగా దర్యాప్తు చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో అశ్వత్తమ ఈదలబలాపురం వైసిపి నాయకులు పాల్గొన్నారు.

దొంగతనం కేసుల్లో రికవరీ చేయండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్ : దొంగతనం కేసుల్లో సత్వరమే రికవరీ చేసేలా చర్యలు చేపట్టాలని నూతన డిఎస్పి.. శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను వారు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. తదుపరి స్టేషన్లో ఉన్నటువంటి పలు రికార్డులను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ కేసులు ఎన్ని? పూర్తి అయిన కేసులు ఎన్ని? తదితర కారణాలను సీఐ సుబ్రహ్మణ్యం ద్వారా అడిగి తెలుసుకున్నారు. నేర విచారణలో ఎటువంటి పరిస్థితుల్లో కూడా పెండింగ్ ఉండరాదని వారు సూచించారు. ఎండాకాలమును దృష్టిలో ఉంచుకొని కూడా పోలీసులు తమ ఆరోగ్యాన్ని కూడా చూసుకోవాలని తెలిపారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని పి బ్యాడిగేరా గ్రామపంచాయతీలోని కేంకేరా గ్రామం లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నరేంద్ర కుమార్ ఎంపీపీ రేణుక కామరాజ్ తెలిపారు ఈకార్యక్రమానికి మడకశిర నియోజకవర్గ శాసనస భ్యులు డాక్టర్ తిప్పేస్వామి హాజరవుతారన్నారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి మండల పరిషత్ ఉపాధ్యక్షులు కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్లు సర్పంచ్లు,ఎంపీటీసీ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు సచివాలయం కన్వినర్ లు, గృహసారతులు గ్రామ వాలంటీర్లు రేషన్ షాప్ డీలర్లు సచివాలయ సిబ్బంది అందరు పాల్గొని జయప్రదం చేయాలనీ వారు కోరారు.

ఆటో కార్మికుల సమస్యల పరిష్కరించండి

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పెడపల్లి బాబా, సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ లు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోఈనెల 23వ తేదీన సత్యసాయి జిల్లా కలెక్టర్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలని పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియుజిల్లా నాయకులు పై పల్లి గంగాధర్, సిఐటియు మండల కార్యదర్శి బాబావలి, తిప్పన్న, మహబూబ్బాషా, ఆటో కార్మికుల యూనియన్ నాయకులు వజ్రం నాగప్ప ,హనుమంతు ,మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పేదల కడుపు కొట్టిన వైసీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్ : తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అన్నా క్యాంటీన్లుతో పేద ప్రజలు తమ ఆకలిని తీర్చుకునే వారిని, వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నా క్యాంటీన్లు మూసి వేయడంతో పేద ప్రజలు ఆకలికి వైసీపీ ప్రభుత్వం గండి కొట్టిందని టిడిపి నాయకులు పురుషోత్తం గౌడ్, పరిసే సుధాకర్, రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ప్రభుత్వ ఆసుపత్రి పక్కన గల అన్నా క్యాంటీన్లో వేలాదిమంది పేద ప్రజలకు భోజన పంపిణీ నిర్వహించారు. నేటి భోజన దాత కీర్తిశేషులు శ్రీశైలం జయ నాగలక్ష్మి జయంతి సందర్భంగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ భోజన పంపిణీకి సహాయ సహకారాలు అందించిన గురు స్వామి గౌడ్, శ్రీశైలం గగన్ తేజ్ గౌడ్, శ్రీశైలం విశాల్ గౌడ్ లకు నాయకులు ప్రత్యేకంగా అభినందించారు.మారుతి స్వామి, చెలిమి శివరాం, కృష్ణాపురం జమీర్ అహ్మద్, అంబటి సనత్, అద్ర మహేష్ పాల్గొన్నారు.

వైఎస్సార్ భీమా తక్షణ సాయం

విశాలాంధ్ర-గోరంట్ల: మండల పరిధిలో పాలసముద్రం పంచాయతీ పాలసముద్రం గ్రామ నివాసి అయిన మాల రామాంజినమ్మ అనారోగ్యం కారణంగా మరణించింది.విషయం తెలుసుకున్న సర్పంచ్ గంగప్ప, ఎంపీపీ ప్రమీల మూర్తి వెంటనే స్పందించి వారికి తక్షణ సహాయం క్రింద పది వేల రూపాయలు వారి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మృతురాలు రామాంజినమ్మ కుటుంబసభ్యులు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణకు,సర్పంచ్ గంగప్పకు కృతజ్ఞతలు తెలిపారు.సచివాలయం కన్వీనర్ గోవిందరెడ్డి,వార్డ్ మెంబర్ ఆదిరెడ్డి,పంచాయతీ కార్యదర్శి నాగరాజు,వెల్ఫేర్ అసిస్టెంట్ లోకేష్ నాయక్,చంద్రశేఖర్‌రెడ్డి,మంజునాథ్,పుత్రబాబయ్య పాల్గొన్నారు.



వేరుశెనగకు రిజిస్ట్రేషన్ చేసుకోండి

గోరంట్ల: సబ్సిడీ విత్తన వేరుశెనగ కోసం మండల పరిధిలోని రైతులు గురువారం నుండి తమ సంభందిత రైతు భరోసా కేంద్రాలలో పేర్లు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి యస్.మహబూబ్ భాష తెలిపారు.ఈ సందర్భంగా మహబూబ్ భాష మాట్లాడుతూ కె సిక్స్ రకం 4387 క్వింటాల్ మండలానికి కేటాయించారని,రైతులు తమ ఆధార్ కార్డ్, ఫోన్ నంబర్ ,పట్టాదార్ పాసుపుస్తకమ్ జిరాక్స్ లు తీసుకొని రైతు భరోసా కేంద్రాలలో సమర్పించాలని, రైతు భరోసా కేంద్రాలు వేరుశనగ విత్తనం కోసం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రిజిస్ట్రేషన్లు పనిచేస్తాయని, అర ఎకరాకు 30 కేజీలకు 1,674, రూపాయలు,అర ఎకరా నుండి ఒక ఎకరా వరకు 60 కేజీలకు 3,348రూపాయలు, ఒక ఎకరా పైన 90 కేజీ లకు 5,022 రూపాయలు ధరలు రైతులు చెల్లించాల్సి ఉంటుందని, ఈ అవకాశాన్ని మండలపరిధిలో నిగ్రామాల రైతులు అందరు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా తెలిపారు.

లేపాక్షి: లేపాక్షి మండల వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్ 2023కు గాను 12 రైతు భరోసా కేంద్రాలలో గురువారం నుంచి వేరుశనగ విత్తనం కావాల్సిన రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని వ్యవసాయాధికారి శ్రీలత తెలిపారు. వేరుశనగ విత్తన పంపిణి 40 శాతం సబ్సిడితో సరఫరా చేస్తామన్నారు. ఒక బస్తా (30 కేజీలు) రూ.2790లు వుండగా సబ్సిడి పోను రూ. 1674లు రైతు చెల్లించాల్సి వుంటుందన్నారు. రెండు బస్తాలు (60 కేజీలు) రూ.5580లు వుంటే సబ్సిడీ పోను రూ.2232లు రైతు చెల్లించాలన్నారు. అదేవిధంగా మూడు బస్తాలు (90 కేజిలు) రూ. 8370లు వుంటే సబ్సిడి పోను రూ.5022లు రైతు చెల్లించాలన్నారు. వేరుశనగ విత్తనం పొందాల్సిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, మొబైల్ నెం. తీసుకుని రైతు భరోసా సిబ్బందిని సంప్రదించాల న్నారు. అయితే ఈనెల చివరన విత్తన పంపిణి మొదలవుతుందన్నారు.

ఉపాధి పనులలో పారదర్శకతా పాటించండి

విశాలాంధ్ర - అగళి : గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులు పారదర్శకంగా ఉండాలే చూడాలని ఎంపిడిఓ సరేంద్ర కుమార్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉపాది హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందశాతం కూలీలశాతాన్ని పెంచాలన్నారు మండలంలో 2600 పైచిలుకు కూలీలు ఉండగా 1920 మంది కూలీలు క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్నారని, లక్ష్యాన్ని చేరే విధంగా కూలీలను ప్రోత్సహించాలన్నారు. జాబ్ కార్డు లేని కూలీలు పనులు కావాలని కోరితే వారికి పనులు కల్పించడంతోపాటు జాబ్ కార్డులు మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా 150 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఇప్పటివరకు 95 ఎకరాలో పండ్లు తోటలు పెంపకానికి అంచన వేసి ప్రభుత్వానికి నివేదించామన్నారు. ఇంకా ఎవరైనా రైతులు అశక్తి కనపరిస్తే ఈ నెల ఆఖరులోపు రైతుల నుంచి వివరాలు సేకరించి అంచనాలు వేయాలన్నారు. 17 రకాల పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శివన్న, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీధర్, దేవగిరి దివాకర్, శ్రీనాథ్, రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కార్మికులకు చేనేత పరికరాల పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని శాంతినగర్ లో గల కెవిఎస్ ప్రభుత్వ పాఠశాల యందు జాతీయ చేనేత అభివృద్ధి పథకంలోని హెచ్ ఎస్ అంశం కింద 48 మంది ఎస్సీ చేనేత కార్మికులకు మోటారు లిఫ్టింగ్ మిషన్లు, ఆరు గుంత/ ఫ్రీమ్ మగ్గములు పంపిణీ చేయడం జరిగిందని చేనేత జౌళి శాఖ అధికారి రమేష్ గురువారం పేర్కొన్నారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ ఈ పరికరాలను ఆయా వార్డ్ కౌన్సిలర్ల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ప్రభుత్వం ద్వారా ఎస్సీ వర్గానికి చెందిన చేనేత కార్మికులకు ఈ పరికరాలను జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఇవ్వడం జరిగిందన్నారు. ఎస్సీ చేనేత కార్మికులు 10 శాతము కడితే ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.మున్సిపల్ వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి, వైఎస్సార్ చేనేత జిల్లా అధ్యక్షులు కంబగిరి పెద్దన్న, విజయానంద్, పవన్ పాల్గొన్నారు.

గ్రంథాలయం అకస్మిక తనిఖీ

విశాలాంధ్ర బ్యూరో-ముదిగుబ్బ : స్థానిక గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరాన్ని గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. రమా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ వేసవి శిక్షణా శిబిరం నిర్వహణ క్రమం పరిశీలించారు.స్పోకెన్ ఇంగ్లీష్ ,నాట్య బోధనలు పరిశీలించారు. విద్యా ర్థులు ఇండోర్ గేమ్స్ క్యారమ్స్ ,చదరంగం ఆడగా వీక్షించారు. సంతృప్తి వ్యక్తం చేసి విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను, తినుబండా రాలు,త్రాగునీరు మొదలగునవి, తక్కువ కాకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.నిరంతర పఠనం తో,పఠనాశక్తిని, పెంపొందించు కోవాలని బాగా చదివి మంచి స్థాయికి రావాలని విద్యార్థులకు సూచించారు. గ్రంథాలయ అధికారి మూడే బొజ్జే నాయక్ ,ఉపాధ్యాయులు నాగరాజు నాయక్ ,సిబ్బంది ఖాదర్ బాషా ,విద్యార్థిని విద్యార్థులు ,పాఠకులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో కార్మికుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్ : పట్టణంలోని కేతిరెడ్డి కాలనీ-ఎల్ 3 నివాసముంటున్న కోడె కండ్ల నరసింహులు (33) గురువారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయాన మద్యం మత్తులో ఉరివేసుకొని మృతి చెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన మేరకు మృతునికి బుక్కపట్నం మండలం బుచ్చయ్య గారి పల్లె శోభకు కొన్ని సంవత్సరాల కిందట ఘనంగా వివాహం జరిగింది. తదుపరి మృతుడు నరసింహులు తాగుడకు బానిసై ప్రతిరోజు ఇంట్లో గొడవ పెట్టుకునే వాడని తెలిపారు. ఇదే క్రమంలో భర్త వేధింపులు తాళలేక భార్య శోభ తన పుట్టింటికి వెళ్ళిపోయింది. తొలుత మృతుడు నరసింహులు ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఆరు నెలల కిందట వెళ్ళిపోయాడు అని తెలిపారు. తదుపరి 10 రోజుల కిందట ఇంటికి చేరుకొని, తన తల్లిని తాగేందుకు డబ్బులను అడిగి వేధించేవాడని తెలిపారు. తల్లి చాకలి వృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తోంది. తాగడానికి డబ్బులు లేవని పదేపదే తల్లి చెబుతూ ఉండేది. క్షణికమైన ఆవేశంలో మృతుడు ఇంట్లోనే ఉరివేసుకొని మృతి చెందాడని తెలిపారు. టూ టౌన్ సీఐ- రాజా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని బంధువులు స్థానికులు కోరుతున్నారు. మృతునికి భార్యతో పాటు ఒక కుమార్తె, ఒక కుమారుడు (చిన్న వయసుగల వారు) ఉన్నారు.

గడువులోగా పనులు పూర్తి చేయండి

విశాలాంధ్ర - బత్తలపల్లి : మండల వ్యాప్తంగా జరుగుతున్న మన బడి నాడు- నేడు పనులను సకాలంలో పూర్తి చేయాలని ఇంచార్జి ఎంపిడివో శ్రీదేవి పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో జరుగుతున్న నాడు -నేడు పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అదనపు ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్ జాన్ ను పనులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అదనపు తరగతి గదులు నిర్మాణం పనులు జరుగుతున్నాయి. గత నాలుగు రోజుల క్రితం స్లాబ్ పనులు పూర్తి చేసినట్లు తెలిపా రు.మంజూరు అయిన మొత్తం, ఖర్చు చేసిన మొత్తం తదితర అంశాలపై హెచ్ యంతో తెలుసుకున్నారు. ఇంజనీరింగ్ సహాయకులు గాయత్రి, సి ఆర్పీలు సునీత, వెంకటరమణ సిబ్బంది పాల్గొన్నారు.

డాక్యుమెంట్ రైటర్ ఇక లేరు

విశాలాంధ్ర - గోరంట్ల : గోరంట్ల,చిలమత్తూరు, బుక్కపట్నం, పుట్టపర్తి, ఓడిసి మండలాల ప్రజలకు గోరంట్ల డాక్యుమెంటరీ రైటర్ యూసూఫ్ అంటే తెలియని వారు ఉండరు. ఈ ఐదు మండలాలులోను అందరికీ సుపరిచితుడుగా, రెవిన్యూ భూములకు సంబంధించిన మంచి అవగాహన వ్యక్తి, ప్రజలకు మంచి సలహాదారుడిగా ఉన్న డాక్యుమెంట రైటర్ యూసూఫ్ ఖాన్(అనంత జనశక్తి శ్రీ సత్య సాయి జిల్లా ఇన్చార్జ్ మస్తాన్ పెదనాన్న) గురువారం ఉదయం మృతి చెందాడు. యూసుఫ్ ఖాన్ మృతి మండలానికి పెద్ద తీరని లోటు అని, ఆయన పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని మండల ముస్లిం మైనార్టీ సోదరులు మరియు హిందూ మత యావన్మంది సోదరులు వారి ఇంటి వద్దకు వెళ్లి నివాళులర్పించారు. పట్టణ ప్రజలు అతని సహచరులు బంధుమిత్రులు ఆ అల్లాను ప్రార్థిస్తూ అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ డాక్యుమెంట్ రైటర్ యూసఫ్ ఖాన్ మృతదేహానికి నివాళులర్పించారు.

PUTTAPARTHY MUNICIPALITY

ULB Name : Puttaparthy, Address : Commissioner, Puttaparthy Municipality, Telephone No : 9515133115, Email id : ptpcmnr@yahoo.com

E-Tender	Gravel Roads, Estmate Amount : 22.00 Lakhs Under General Fund
Tender Nitification No.	06/2023E1,Dated :18-05-2023
E-Tender Download Start, Date and Time	19/05/2023/10:30 A.M.
Bid Submission end,Date and Time	03/06/1023/ 05:30 P.M
E-Tender Website	https/tender.approcurement.gov.in/
E-mail ID for Clarification/Communication	ptpcmnr@yahoo.com

The details of Name of the work Tender Document, Eligibility Criteria, Bid Submission & Price Bid Opening date and E.M.D details etc, may be seen on e-procurement place Available @ eprocurement.gov.in. The payment shall be made at the available of funds

Sd/-R. Venkatarami Reddy, Commissioner, Puttaparthy Municipality